




పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 13వ డివిజన్ బాలాజీ నగర్, పరిసర ప్రదేశాల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మస్టర్ అటెండెన్స రిజిస్టర్లో హాజరైన పారిశుధ్య కార్మికులు ఫీల్డ్ లో పని చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. పారిశుధ్య ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లతో మాట్లాడి రోజుకు ఎన్ని ట్రిప్స్ వేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయ సెక్రటరీలు, మేస్త్రిలు వార్డులోని అన్ని మైనర్ డ్రైన్స్ పర్యవేక్షించి ఎక్కడ బ్లాక్ అవుతుందో, ఎక్కడ సిల్ట్ ఎక్కువగా ఉందో చూసుకొని రెగ్యులర్ గా డీసిల్టేషన్ చేస్తూ స్ప్రేయింగ్ చేయించాల్సిందిగా సూచించారు



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

'పది'లో బాలికలదే హవా..!

◆83.58 శాతం ఉత్తీర్ణత
◆ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన శాతం
◆జి. దీక్షిత ప్రియకు 598 మార్కులు

పదో తరగతి పలితాల్లో బాలికలు హవా ప్రదర్శించారు. బుధవారం ఉదయం 10 గంటలకు పది ఫలితాలు విడుదల చేశారు. జిల్లా వ్యాపితంగా 83.58 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 81.39 శాతం, బాలికలు 85.78 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వం, ఎయిడెడ్, మోడల్ స్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ప్రయివేటు స్కూల్ విద్యార్థులు 94 శాతం, జెడ్పి విద్యార్థులు 73 శాతం ఫలితాలొచ్చాయి. నారాయణ స్కూల్ రామలింగాపురం నుంచి గొల్ల దీక్షిత ప్రియ 598 మార్కులు సాధించి జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. కెఎన్ఆర్ స్కూల్ విద్యార్థిని శ్రయ శరణి 596 మార్కులు, జెడ్ స్కూల్ కృష్ణనగర్ విద్యార్థిని ఎం.పూజిత 595 మార్కులు, బివిఎస్ కార్పొరేషన్ స్కూల్ విద్యార్థిని మహమ్మద్ జువేరియా 594 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఫలితాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో 83.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాపితంగా 28275 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో బాలికలు 14,250 మందిలో 12,123 మంది పాసయ్యారు. బాలురలో 14,142 మంది హాజరయ్యారు. అందులో 11,150 మంది పాసయ్యారు. బాలికల్లో 85.90 శాతం, బాలురల్లో 81. 52 శాతం మంది పాసయ్యారు. బాలికల్లో 10,467 మంది ప్రథమ, 1178 ద్వితీయ, 478 మంది తృతీయ శ్రేణుల్లోనూ, బాలురల్లో 9278 మంది ప్రథమ, 1444 మంది ద్వితీయ, 788 తృతీయ శ్రేణుల్లో ఉత్తీర్ణత సాధించారు.

స్కూల్ వారీగా ఫలితాలు

జిల్లాలో 28,496 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. అందులో 19,745 మంది ప్రథమ, 2622 మంది ద్వితీయ, 1266 మంది తృతీయ శ్రేణుల్లో పాసయ్యారు. ఎయిడెట్ పాఠశాలల్లో 57.52 శాతం, ఎపి మోడల్ స్కూళ్లలో 91.35 , ఎపిబిసి వెల్ఫేర్ 96.36. ఎపిఆర్ఎస్ 95.02, ఎపి ఎస్‌డబ్ల్యు ఎఆర్ఎస్ 91.90, ఎపిటిడ బ్ల్యుఆర్ఎస్74.14, గవర్నమెంట్ స్కూల్ 63.06, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు 96.72, కెజిబివి 92.24, మున్సిపల్ పాఠశాలలు 67.36, ప్రయివేటు స్కూల్ 94.65, జెడ్పి పాఠశాలలు 73.98 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాలో ర్యాంకర్లు వీరే

పదో తరగతి ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించారు. నెల్లూరు నారాయణ పాఠశాల రామలింగాపురం జి. దీక్షిత ప్రియ (598) , 2. కె. వర్షిత (597), ఐ.తాన్వి (597), కె. సాయి బిల్వేష్ (597), బి. రోషన్ వరుణ్ (597), వాకా ప్రలేఖ్యరెడ్డి (596), నారాయణ స్కూల్ ఆర్ఆర్ నగర్ నెల్లూరు కె. భవ్యశ్రీ (597), రత్నం స్కూల్ కోవూరు నుంచి పల్లంరెడ్డి ఇందుప్రియరెడ్డి (597), నారాయణ స్కూల్ సంతపేట కె. జీతు (596)మార్కులు సాధించారు.

ప్రభుత్వం పాఠశాలలో టాఫర్లు

ప్రభుత్వం, మున్సిపాల్టీ, జెడ్పి పాఠశాలల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. నెల్లూరు భక్తవత్సలనగర్ కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థిని శ్రయ శరణీ (596) జెడ్పి పాఠశాల కృష్ణనగర్ విద్యార్థి మల్లెల పూజిత (595) బివిఎస్ బాలికల పాఠశాల నవాబ్‌పేట డి.సుచరిత (594) కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాల కె.హిమ వర్షిణి (594) జెడ్పి హైస్కూల్ నవలాకులతోట మహ్మద్ జువేరియా (594) బివిఎస్ బాలికల పాఠశాల నవాబ్‌పేట పోతురాజు జె శరన్ 593, కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాల దువ్వూరి. సిగ్ధ, (593) మున్సిపల్ పాఠశాల నవాబ్‌పేట కె. సూర్య (593) సాధించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు డిఇఒ బాలాజీ రావు అభినందనలు తెలిపారు. నగరంలో కెఎన్ఆర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు మూడు ర్యాంకులు సాధించారు హెడ్‌మాస్టర్ విజయ్ ప్రకాష్‌ను తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.ప్రతేడాది మంచి ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలు తీసిపోవని కెఎన్ఆర్ మున్సిపల్ విద్యార్థులు నిరూపిస్తున్నారు.



దీక్షిత ప్రియ (598)



శ్రయ శరణి (596)



మహ్మద్ జువేరియా (594)



దువ్వూరి సిగ్ధ (593)



విజయకేతనం చూపుతున్న కెన్ఆర్ విద్యార్థులు

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలు కట్టడి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో చోటు చేసుకుంటున్న కట్టడి చేసేందుకు, అదేవిధంగా నేరస్తులను పట్టుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలకం కావాలని ఎపిఎస్‌పి బెటాలియన్స్ ఐజి పిబి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ (వర్చువల్) పద్దతిలో పర్యవేక్షించారు. ముందుగా జిల్లాలో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో రికవరీల గురించి స్టేషన్స్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని, అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు , వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని, అది అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమంలో భాగంగా హెల్త్ ఇన్సురెన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. విలేజ్ విజిట్ అందరూ తప్పక చేయాలని ఆదేశాలిచ్చారు. రాత్రి పూట అన్ని స్టేషన్ల లలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలన్నారు. ఎస్పి జి.కృష్ణకాంత్, అడిషనల్ ఎస్‌పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , ఎస్‌బి టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ట్రైనింగ్, ఏఆర్ డిఎస్‌పి లు, ఇతర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌పి కృష్ణకాంత్, అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య

కమిషనర్ నందన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ గా వై.ఓ. నందన్ పూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలోని కమీషనర్ ఛాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రతి 14 రోజులకు ఒకసారి ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబుజియా చేప పిల్లల పెంపకం తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ. నందన్ సూచించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో బుధవారం సమీక్ష నిర్వహించారు..

మత్స్యభవన్ అభివృద్ధికి ప్రణాళికలు

నెల్లూరు :నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని మత్స్య భవన్ ను ఆధునీకరి ంచేందుకు తగిన ప్రణాళికలను రూపొందించి, వేగవంతంగా పనులను పూర్తి చేయాలని కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూడో డివిజన్ మైపాడు రోడ్డు, సింహపురి కాలనీ, ప్రశాంతి నగర్, వేణుగోపాలస్వామి నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. స్థానిక మత్స్య భవన్ ను సందర్శించి వసతులను పరిశీలించారు.స్థానిక సింహపురి పార్కు, జాఫర్ సాహెబ్ కెనాల్ కట్ట పాఠశాలలను కమిషనర్ సందర్శించి వసతులను పరిశీలించారు. అనంతరం స్థానిక రామ లింగాపురం అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, తదతరుల అధికారులు ఉన్నారు.

'ఉగ్ర'దాడి హేయం

సిపిఎం ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్ గామ్ ఉగ్రదాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు సిపిఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రదాడిలో కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ మృతిచెందడంపై సిపిఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మధుసూదన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఆయన కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని సిపిఎం డిమాండ్ చేసింది.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు చెప్పారు. మండల కేంద్రమైన లింగ సముద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం అనేక వసతులను సౌకర్యాలను కల్పిస్తుం దన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి మోడల్ ప్రైమరీ స్కూల్ గా మారుతుందన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఎంఇఒ - 2 శివ కుమార్, కాంప్లెక్స్ చైర్మన్ ఉమ్మడిశెట్టి మాధవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెబోయిన సుధాకర్ రావు, ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు ఉన్నారు.



రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.ఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం పామూరు బస్టాండ్ సర్కిల్ వద్ద వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా కందుకూరు మోటారు వాహనపాల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించే విధంగా వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్‌లోభాగంగా భాగంగా సీటు బెల్ట్ లేకుండా ప్రయాణం చేయుచున్న 2 మోటారు కార్ వాహనాలను పరిమితిని మించి ప్రయాణం చేయుచున్న 2 ఆటోలకి, ఒక గూడ్స్ వాహనములకు డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణముగా కేసు నమోదు చేశారు. భాగంగా ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఇంటూరి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : పేదలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని అంకాబోపాల పురం అయ్యవారిపల్లె గ్రామాల్లో గత వైసిపి ప్రభుత్వ హయంలో ఉపాధి నిదులు రూ.90' లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాలను బుధవారం ఎంఎల్ఎ ప్రారంభించాచరు. అంకభూపాలపురంలో పల్లెపండుగ కార్యక్రమంలో బాగం గా ఉపాది నిధులు రూ 10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, గోకులం హెడ్లు, గొర్రెలు హెడ్డును ఎమ్మెల్యే ప్రాంభించారు. ఐదుగురు రైతులకు ట్రాక్టర్ గొర్రుఅడ్డలు. ఒక రైతుకు రోటావేటర్, మరొక రైతుకు విత్తనాలు ఎదపెట్టోఅడ్డను ఎమ్మెల్యే నాగేశ్వరరావు రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడారు. గత ప్రభుత్వ గ్రామాల్లో మౌళిక వసతులను పట్టించుకోలేదని తెలిపారు.గ్రామాల్లో డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగాఉందని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు పేదలకు సంక్షేమ అభివది పలాలు అందించేందుకు అహర్నిశలు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ నరేంద్రదేవ్, అగ్రికల్చరల్ ఏడి అనసూయ, పం చాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, ఏపిడి బాబూరావు ఏవో హేమంత్ భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ప్రగడ నరసింహం, ప్రగడ శ్రీనివాసులు, బక్కమంతులు మాల్యాద్రి చెంచు శ్రీనివాసులు, పంది లక్ష్మీనారాయణ, ప్రగడ మోహన్ రావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

టీ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం కాళిదాసు వారి వీధిలో బుధవారం 'మిలిటరీ చాయ్' టీ షాపును సిఐ వెంకటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిలటరీ చాయ్ షాపులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చాలా చక్కగా రుచికరంగా ఉందని, ఇలానే కస్టమర్లకు మంచి రుచితో కూడిన టీ ఇవ్వడం ద్వారా వ్యాపార అభివద్ధి చక్కగా జరుగు తుందన్నారు. టీ షాప్ యజమాని నీలిశెట్టి మణికంఠ కు సిఐ ఆల్ ద బెస్ట్ తెలిపారు.షాప్ యజ మాని మణికంఠ ఆర్యవైశ్య యువకులు సిఐ సత్కరించారు. హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు,ఆర్యవైశ్యనాయకులు పబ్బిశెట్టి వరదరాజ, మురారిశెట్టి సుధీర్ కుమార్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్,కొత్తూరి సుధాకర్,గుర్రం చిన్న అల్లూరయ్య,రవ్వా శ్రీనివాసులు,చీదేళ్ళ వేణుగోపాలరావు, చీదెండ్ల కష్ణ,కంకణాల వెంకటేశ్వర్లు, ఇస్కాల మధు, సిరి శివ, ఆర్ఎస్ రాము, ఇన్నమూరి నరసింహ, జయకృష్ణ, మణికంఠ మిత్రులు పాల్గొన్నారు.



బంగారు నగలు దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : అక్షయ తృతీయ పురస్కరించుకుని నగరంలోని మాగుంట లే అవుట్ వద్ద సీపీఎంఆర్ జ్యువెలరీ ప్రత్యేక విభాగంలో సోమ ఎక్స్క్లూజివ్ సిల్వర్ జువెలరీని "కోర్టు" మూవీ ఫేమ్ హీరోయిన్ కుమారి శ్రీదేవి, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు శ్రీ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు.ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సిల్వర్ జువెలరీ అద్భుత కలెక్షన్స్ తోపాటు 92.5 క్వాలిటీ కలిగిన తయారీ ధరకే అందించడం అభినం దనీయమన్నారు. సీఎంఆర్ జ్యువెల్లరీ అధినేతలుఎం శ్రీనివాసరావు,సంతోష్, గణేష్, మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఫ్యాషన్స్ లతో దేశ నలుమూలల నుండి సేకరించిన హ్యాండ్ పిక్ డిజైన్లతో 92.5 టచ్ కలిగిన సోమ ఎక్స్క్లూజివ్ సిల్వర్ జువెలరీ ని నెల్లూరుకు పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎంఆర్ అధినేతలు మా పూరి శ్రీనివాసరావు, సంతోష్, గణేష్, మేనేజర్లు వాసు, ప్రసాద్, శైలేష్ పాల్గొన్నారు.



'పది' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -గుడ్లూరు :'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రవేట్ పాఠశాలలకు పోటా పోటీగా మార్కులు సాధించి సత్తా చాటారని ఎంఈఓ గోవర్ధన్ బుధవారం తెలిపారు మండలంలోని బసిరెడ్డి పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన డి వర్షిని 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 582 మార్కులు సాధించి మండలం ఫస్ట్ ర్యాంకు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు తెచ్చినట్లు ఎంఈఓ తెలిపారు గుడ్లూరు లోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో సిహెచ్ రేణుక 582 మార్కులు సాధించింది గుడ్లూరు లోని అభ్యు దయ పాఠశాల లో సంకీర్తన 581 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించగా చేవూరు ప్రభుత్వ పాఠశాలలో చదివిన స్పందన 534 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ తెలిపారు.




సత్తాచాటిన 'పది' విద్యార్థులు

జిల్లాలో పది విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాలలో తమ సత్తా చాటారు. జిల్లాలో 83.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా స్కూల్ యజామాన్యాలు అభినందించాయి.

శివసాయి హైస్కూల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కందుకూరు :'పది' ఫలితాలలో కందుకూరు శ్రీ శివసాయి హైస్కూల్ విద్యార్థులు విజయభేరిని మ్రోగించారు. ఈ ఫలితాలలో స్కూల్ ఫస్ట్ మార్క్ ఎస్ హిమ శ్రీకి 590, స్కూల్ సెకండ్ మార్క్ బి దీపికా, కె కళ్యాణికి 581, స్కూల్ థర్డ్ మార్క్ వి లిఖితకి 576 మార్కులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఓ శివ రామయ్య తెలిపారు. అత్యధిక మారులు సాధించిన విద్యార్థిని. విద్యార్థులను శివ రామయ్య అభి నందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న శివరామయ్య

శేషు స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బుజబుజ నెల్లూరు లోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 100 కి 100 శాతం ఉత్తీర్ణత (43/43) సాధించారు 43 మంది విద్యార్థులకు గాను 43 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ శేషు ప్రత్యేకంగా అభి నందిం చారు. విద్యార్థుల కు అభినందనలు తెలిపారు.



సాయి సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :పది ఫలితాల్లో మండలం నూటికి నూరు శాతం త్తీర్ణత సాధించినట్లు ఎం. ఈఓ మల్లిఖార్జునరావు తెలిపారు. పోకూరు . పోకూరు సాయి సిద్ధార్థ హైస్కూల్లో 90 మందికి గానూ 90 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు. వలేటివారిపాలెం హైస్కూల్లో చదివిన విద్యార్థిని గొర్రెపాటి లక్ష్మీశ్రీ 600లకు గానూ 592 మార్కులు సాదించిందన్నారు. మోడల్ స్కూల్లో చదివిన బోడా సస్యశ్రీ 592 మార్కులు సాధిం చిందన్నారు. పోకూరు సాయని దార్థ హైస్కూల్లో చదివిన రజిత 593 మార్కులు సాధిం చిందన్నారు.



ఎం రక్షిత (593)

నేతాజీ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్:'పది' ఫలితాల్లో శ్రీ నేతాజీ(ఎంఎస్ఆర్) పైలట్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎం నవీన్ స్వరూప్ రెడ్డి 594/600, టి. భవేష్ వర్ధన్ 591/600, కె. వినయ్ కుమార్ 591 వంటి మార్కులతో ఘనవిజయం సాధించారు. 93 మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించారు ఇంతటి ఘనవిజయం సాధించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ విద్యారత్నం శ్రీ ఎం. వి. నేతాజీ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రెసిడెంట్ శ్రీమతి వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు కే నరేందర్ రెడ్డి, డా. సి ఎస్.సుబ్రామ్ మరియు డాక్టర్ శ్రీమతి అలేఖ్య రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బి.వి. సుధ, వైస్ ప్రిన్సిపాల్ కే.స్పందన, పాఠశాల హెడ్మాస్టర్ ఎస్. వి. ఎల్. నరసింహారావు, ఏ.ఓ.చెంచయ్య ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పది విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. గురువారం విడుదల చేసిన ఫలితాలలో పెద్దపవనిలోని ఎపి గురుకుల పాఠశాలలో 81 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె స్నేహలత చెప్పారు.ఎస్.కవిత 593 మార్కులతో ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఎం.తేజస్విని 577 మార్కులతో ద్వితీయ స్థానంలో సాధించినట్లు తెలిపారు. పెద్దపవని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 70 మంది పాసై 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం టి.శ్రీనివాస్ తెలిపారు. లింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు చెప్పారు. మొగిలి చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోలోనూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కే సూర్య ప్రకాష్ రావు చెప్పారు. ఏపీ మోడల్ స్కూల్లోనూనూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ హఫ్తార్ తెలిపారు. వి.ఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం ఇందిరా తెలిపారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 38 మంది పరీక్షలకు రాయిగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషలాఫీసర్ జ్యోతిబాయ్ చెప్పారు.



కవిత



తేజస్విని

నాగతేజకు 594 మార్కులు

నెల్లూరు : పది ఫలితాలలో అనంతసాగరం మండల పరిధిలోని సోమశిల ప్రాంతానికి చెందిన ఇ. నాగతేజ 594 మార్కుల సాధించి సత్తా చాటాడు. ఆ విద్యార్థి తండ్రి ఈవి సుబ్బయ్య అల్లూరు మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, తల్లి టి.శారద కావలి ప్రాజెక్టు ఎసిడిపిఒగా పనిచేస్తున్నారు. నగరంలోని నారాయణ హైస్కూల్లో చదువుతున్న నాగతేజ పది పరీక్షల్లో 594 మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందడంతో పాఠశాల అధ్యాపక బృందం అభినందించింది. భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నాగ తేజ 594 మార్కులు సాధించినందుకు వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.వరప్రసాద్‌రావు, హైదరాబాదుకు చెందిన ప్రముఖ విద్యాసంస్థల ఎండి డాక్టరు వి.దామోదరరావు అభినందించారు.



నాగతేజ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి- కందుకూరు

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ సాజియా 600 మార్కులకు గాను 571 మార్కులతో సాధించింది. 570 మార్కులు జి లక్ష్మి ప్రసన్న, షేక్ సుభాని సాధించగా,500 మార్కులకు పైగా విద్యార్థినిలు 26 మంది సాధించారు. 70 శాతం మార్కులు 30 మందికి వచ్చాయి. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె ద్వారకా రాణి విద్యార్థులను అభి నందించారు.



బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల విజయ ఢంకా..

కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ లోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించాలని విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. దామా రక్షణ (594/600) టౌన్ ఫస్ట్ గా నిలిచిందని,కె షన్విత హాసిని (593) , కె. వేదశ్రి (592), యు అమూల్య (592), డి యువ సంజయ్ (592) వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని, అలాగే 590 పైగా మార్కులు 17 మంది, 580 కి పైగా మార్కులు 40 మంది, 550 కి పైగా మార్కులు 97 మంది, 500 కు పైగా మార్కులు 181 మంది విద్యార్థులు సాధిం చారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.



ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

మర్రిపాడు మండలంలో 84శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-మర్రిపాడు

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు జ్యోతి, ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి వారు అభినందనలు తెలియజేశారు. మండలంలో మొత్తం 377మంది విద్యార్థులు పరీక్ష రాయగా 316మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు మండలంలో మొదటి ఐదు స్థానాలు దక్కించుకొని ప్రతిభ చూపారు. నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు లహరి 582 మార్కులతో ప్రథమ స్థానం, మహిత 581 మార్కులతో ద్వితీయ స్థానం, రమ్య 580 మార్కులతో తృతీయ స్థానం, మనోహర్ 574 మార్కులతో, యశ్వంత్ 573 మార్కులతో సత్తా చాటారు. కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శశి 571 మార్కులు, చిలకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన అమృత 570 మార్కులు సాధించారు. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 24కి 22 మంది, చిలకపాడు ఉన్నత పాఠశాలలో 18కి 13 మంది, చుంచలూరు ఉన్నత పాఠశాలలో 29కి 19 మంది, కంప సముద్రం ఉన్నత పాఠశాలలో 22కి 21 మంది, కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలో 17కి 16 మంది, మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 45కి 30 మంది, నందవరం ఉన్నత పాఠశాలలో 39కి 31 మంది, పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 26కి 24 మంది, పొంగూరు ఉన్నత పాఠశాలలో 15కి 13 మంది, టి.ఎస్.పేట ఉన్నత పాఠశాలలో 29కి 24 మంది, కెజిబివి మర్రిపాడులో 37కి 35 మంది, నందవరం మోడల్ స్కూల్లో 76కి 68 మంది ఉత్తీర్ణత సాధించారు.


లహరి (582)


మహిత (581)


రమ్య (580)

'విశ్వశాంతి' విద్యార్థుల ప్రభంజనం





ప్రజాశక్తి-కావలి : 2024-25 విద్యాసంవత్సరంలో ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి, ప్రభంజనం సృష్టించారు. ఈ స్కూలుకు చెందిన విద్యార్థులు డి. భార్గవి 586/600, ఎన్.వెంగళరావు 577/600, సి.హెచ్. హంసిత 574/600, సి.హెచ్.హేమ్ప573/600, జి.నిహారిక 563/600 మార్కులు సాధించిన పట్టణంలో తమ పాఠశాల కీర్తి బావుటాను ఎగురవేశారు. ప్రతీ ముగ్గురిలో ఒకరు 500 మార్కుల పైన సాధించారు. పరీక్షకు 35 మంది హాజరు కాగా, 34 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ దేవినేని వెంకట రమణయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సత్కరించారు.

నలంద స్కూల్కు ప్రముఖస్థానం



ప్రజాశక్తి-కావలి : ఎస్.ఎస్.సి.పరీక్షా ఫలితాలలో కావలి నలంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి బి.ప్రణీత్ 593/600 మార్కులు తెచ్చుకుని ప్రముఖ స్థానం సాధించారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల అధినేత ఎం.డి. మజహర్ సదరు విద్యార్థిని ఘనంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా నేటి విద్యా విధానంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో చదువుకుంటే వారు తప్పక విజయం సాధిస్తారని తెలియజేశారు. తమ విద్యార్థి ప్రణీత్, జి. కేతన్ ఈ విలువలు కలిగి చదవడం వల్ల నేటి ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. నలంద విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.డి. వసీమ్, ఫహీమ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువులలో ముందు వరుసలో నిలబడేటట్లుగా వారిలోని శ్రద్ధ పెంచి, వారి విజయానికి బాటలు వేయడంలో ఉపాధ్యాయులు, తమ కృషి, తల్లిదండ్రుల సహకారం విజయానికి కారణమన్నారు.

క్రాంతి హైస్కూల్ విజయకేతనం



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్లో ఉన్న క్రాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 2025-26 జరిగిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ హైస్కూల్కు చెందిన సి హెచ్ మాధురి 600 మార్కులకు గాను 585 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచారు. తరువాత కె వి మదుశ్రీ 569 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే 563,మార్కులతో తేజస్విని, 525మార్కులతో విరాట్ చరణ్ 517 మార్కులతో సాధించి విజయ దుందుభి మోగించారు. విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులను ఆ స్కూల్ కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస్ కిరణ్ అభినందించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అలానే విద్యార్థి లకు మంచి విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

సెయింట్ జోసెఫ్ విజయ దుందుభి




ప్రజాశక్తి-ఉలవపాడు : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సెయింట్ జోసెఫ్ పాఠశాల 592 మార్కులు సాధించి మండల మొదటి ర్యాంకు సాధించి విజయం దుందుభి మోగించింది. సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుతున్న చేజర్ల వెంకటరామిరెడ్డి 592 మార్కులు సాధించి మండలం మొదటి ర్యాంకు సాధించారు. పాఠశాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.వి వర్గీస్ ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సయ్యద్ సుహాన 584 మార్కులు సాధించి మండల రెండో స్థానంలో నిలిచారు. విద్యార్థులు విజయం సాధించి విద్యా సంస్థ శ్రీ సాయి హై స్కూల్ కరస్పాండెంట్ కేతవరపు. వెంకట శేషమ్మ ప్రిన్సిపల్ మోనిక, శుభాకాంక్షలు తెలిపారు.

శాంతినికేతన్ స్కూల్ హవా..



ప్రజాశక్తి-అనంతసాగరం : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శాంతినికేతన్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి ఇబ్బిడి లహరి 600 మార్కులు గాను 589 మార్కులు సాధించి మండలంలో టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా శాంతినికేతన్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ను ఇబ్బిడి లహరి తండ్రి వైసీపీ జిల్లా యూత్వింగ్ ప్రధాన కార్యదర్శి ఇబ్బిడి జనార్దన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థులను మండల విద్యాధికారులు పద్మజ, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందించారు. శాంతినికేతన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

'ఎస్ఆర్కె' విద్యార్థి టాప్..



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీలో ఉన్న ఎస్ఆర్కె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న బి.లక్ష్మి ప్రియా 569 మార్కులతో బోగోలు మండలం ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీ హరిబాబు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీహరిబాబు మాట్లాడుతూ ఎస్ఆర్కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి మొత్తం 42మంది విద్యార్థులు పరీక్షలు రాశారని వారిలో 34మంది పాస్ అయ్యారని, 80.95 పర్సంటేజీ వచ్చిందని తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల కలిగిరి విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సరికొత్త రికార్డు నెలకొల్పారు. మొదటిసారిగా మా పాఠశాలలో 591/600 మార్కులు సాధించిన జస్వంత్ అనే విద్యార్థి సాధించాడు. పాఠశాలలో మొత్తం విద్యార్థులకు 81 మంది విద్యార్థులకు గాను 79 మంది విద్యార్థులు అత్యంత ఫలితాలను సాధించారు. ఇందులో 500 పైగా 21 మంది విద్యార్థులు సాధించారు. 500 మార్కులు సాధించడం ఎంతో గర్వకారణంగా పాఠశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ హర్షం తెలియజేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-ఎఎస్పేట : మండలంలోని మండల హెడ్ క్వార్టర్లో పలు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రోగ్రెస్ చేపడుతున్నట్లు సంగం సర్కిల్ సిఐ వేమారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్ఛార్జ్ ఎస్ఐ రాజేష్, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదాని స్కూల్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పదవ తరగతి పరీక్షలలో అదాని విద్యా మందిర్ విద్యా ర్థులు విజయకేతనం ఎగురవేశారు. కృష్ణపట్నం పోర్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని అదాని విద్యా మందిర్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. జి. భావన 600 మార్కులకు 589 మార్కు లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జాన్సి కుమారి 585 మార్కులతో రెండవ స్థానంలో, ఎ. మోహన వెంకట స్వరూప 575 మార్కులతో మూడవ స్థానంలో, ఆజీమ్. షేక్ 572 మార్కులతో నాల్గవ స్థానంలో, సూర్యాంశ్ రాయ్ 566 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచారు.63 మంది విద్యార్థులలో 61 మంది ఉత్తీర్ణులయ్యారని ఆ దానీ విద్యా మందిర్ ప్రిన్సిపాల్ జె. శ్రీనివాసరావు బుధ వారం తెలిపారు.కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్, అ దానీ ఫౌండేషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జార్జ్ థామస్, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రతిభ ప్రదర్శించిన విద్యా ర్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ఆధార్కార్డుల్లేక యానాదుల ఇబ్బందులు

ప్రజాశక్తి-కావలి

తీరప్రాంత యానాది కాలనీ వారికి ఆధార్కార్డులు లేక పోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని దళిత సంఘర్షణ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ ఆధార్కార్డుకి అనేక నిబంధనలు ఉండటం వల్ల తీసుకోలేక పోయామని తుమ్మలపెంట గ్రామస్తులు వాపోయారని పేర్కొన్నారు. తీర ప్రాంత గ్రామాలలో రెవెన్యూ అధికారులు సచివాలయం ఉద్యోగస్తులు, స్థానిక రెవెన్యూ అధికారులు తుమ్మలపెంట తీర ప్రాంత యానాది కాలనీని పట్టించుకోక పోవడం వల్ల నూరుశాతం ఆదార్కార్డులు లేవన్నారు. వారిని గాలికి వదిలివేసారని తెలిపారు. కలెక్టర్ స్పందించి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ లేకపోయినా యానాదులకు తక్షణమే ఆధార్కార్డు ఎన్రోల్ చేయాలని ఆదేశించడంతో తహశీల్దార్ చొరవతో ఆదేశాలతో రోజుకి 25మంది ఆధార్కార్డులు ఎన్రోల్ చేస్తున్నారని తెలిపారు. స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విడవలూరు మండలం నుండి కావలి కొత్తసత్రం దాకా తీర ప్రాంత యానాది కాలనీలో ఆధార్కార్డులు లేవని తెలిపారు. యానాదులను సమీకరించి అన్న క్యాంటీన్లో భోజనం తిని ఆధార్కార్డుల ఎన్రోల్కు హాజరవుతున్నారని తెలిపారు. తుఫాన్లు వచ్చినా అల్పపీడనం వచ్చినా ఆధార్కార్డు లేకపోవడంతో బియ్యం ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికి రేషన్కార్డులు ఇవ్వడం లేదన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకొని పోతామని తెలిపారు. యానాదుల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. స్థానిక అధికారులు యానాదుల పేరు చెప్పి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందేవారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. దొంగ సర్టిఫికెట్లు ఏరివేయాలని ఉద్యమం చేస్తామని తెలిపారు. దొంగ సర్టిఫికెట్తో వ్యవసాయ అధికారులుగా చలామణి అవుతున్నారని తెలిపారు. కత్తి ఆదెయ్య, జెడ్డా వాసు, కత్తి.రమణయ్య, శేషమ్మ, మానికల రమణయ్య, గబ్బర్సింగ్, గ్రామనాయకులు పాల్గొన్నారు.


తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న యానాదులు

ఎంఎల్ఎ చొరవతో పున్నూరుకు భవిష్యత్తు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో పున్నూరు భావితరాల భవిష్యత్తు మెరుగు పడుతుందని నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచు కిషోర్బాబు అన్నారు. బుధవారం పున్నూరు గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న పున్నూరు చెరువును ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి సహకారంతో ట్యాంకులుగా ఏర్పాటు చేసి లీజు దారులకు ఇవ్వడం ద్వారా గ్రామానికి ఆదాయం చేకూరుతుందన్నారు. అంతేకాకుండా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్తోపాటు, సేద తీరేందుకు బల్లలు ఏర్పాటు చేస్తామన్నారు. చెరువును ఎంతో సుందరంగా తయారుచేసి చెరువు చుట్టూ కిలోమీటర్ ట్రాక్ తోపాటు సోలార్ లైట్స్, 600 పైచిలుకు టెంకాయ చెట్లు వేసి చెరువును రాబోయే రోజుల్లో సుందరంగా తయారు చేస్తామన్నారు. ఎంఎల్ఎ సహకారంతో చెరువు ఆధునీకరణ పనులకు ఆరు లక్షల ఖర్చవుతుందన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి, కోడూరు కమలాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జూలైలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డిని పున్నూరు ప్రజలు ఆహ్వానిస్తారన్నారు. ఈ చెరువు ద్వారా గ్రామానికి సంవత్సరానికి రూ.6లక్షల వరకు ఆదాయం ఉంటుందని తద్వారా పున్నూరు గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో బాలబొమ్మ వెంకట శేషయ్య, ఉడతా సుమన్, ముంగర విజయకుమార్, తిరకాల సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఉగ్రదాడిలో కావలి వాసి దుర్మరణం



ప్రజాశక్తి-కావలి : జమ్మూకాశ్మీర్ పహల్గామ్లో మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో కావలి వాసి సోమిశెట్టి మధుసూదనరావు (45) బలి అయ్యాడు. కావలిలో సోమిశెట్టి తిరుపాలు – పద్మావతిల కుమారుడు బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తున్నాడు. టూరిస్ట్గా భార్య, పిల్లలతో జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి వెళ్లి, అక్కడ ఉగ్రవాదులదాడిలో చనిపోయాడు. కాగా అతని శరీరంలో 42 బుల్లెట్లు దిగబడినట్లు సమాచారం. మధుసూదన్కు భార్య కామాక్షి, ఇద్దరు పిల్లలు. ఒక కుమార్తె మేధు, కుమారుడు దత్తు, అతని పార్థీవదేహం విమానం ద్వారా చెన్నైకి, అక్కడి నుండి కావలికి రానున్నట్లు తెలియ వచ్చింది. మధుసూదన్ మృతితో కావలిలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ, కన్నీరు, మున్నీరు అవుతున్నారు.

హమాలీలకు భద్రత కల్పించాలి



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న రాష్ట్ర గిడ్డంగి సంస్థలు పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని జిల్లా సిఐటియు కార్యదర్శి అజయ్ కుమార్ పేర్కొన్నారు. బోగోలు మండలంలో ఉన్న రాష్ట్ర గిడ్డంగి సంస్థల పని చేస్తున్న హమాలీల భద్రతపై బుధవారం వారితో సమావేశాన్ని నిర్వహించి వారిని సిఐటియు వర్కర్స్ యూనియన్లో సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కార్యదర్శి అజయ్ కుమార్, బోగోలు మండల శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్యలు మాట్లాడుతూ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలు, ఇన్సూరెన్స్ భద్రత, కార్మికుల హక్కులపై అవగాహన కల్పించాలని, సిఐటియు వర్కర్స్ యూనియన్లో చేరి హక్కులను మనమే పోరాడి తెచ్చుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపసాని రమేష్, మండల సిఐటియు నాయకులు, రాష్ట్ర గిడ్డంగి సంస్థ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఉత్తమ మార్కులు

ప్రజాశక్తి-ఎఎస్పేట : మండలంలో మొత్తం 7 ఉన్నత పాఠశాలలు ఒక మోడల్ పాఠశాల ఒక కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకొలను నుండి సిహెచ్.వైష్ణవి అత్యధికంగా 600కు గాను 589 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కావలి యడవల్లి నుండి ఎం. వర్షిత 582 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎపి మోడల్ స్కూల్లో జి.నిహారి 581 మార్కులతో మూడవ స్థానంలోను నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత చిరమన నుండి జి.సాయి సమద్విక 578 మార్కుల తోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోబగుంటలో 572 మార్కులు పి.వినయ్ శ్రీ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపాడు డి.మంజుల 563 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంపర్లపాడు పి.యశస్విని 526, అదేవిధంగా ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రథమ స్థానం ఎండి. అప్స అను విద్యార్థిని 584 మార్కులు తోనూ, ద్వితీయ స్థానం ఎస్. సంజీవని 581 మార్కులతోను, ఎం.హని ప్రియ 578 తృతీయ స్థానం స్థానంలో నిలిచింది. అంతేకాకుండా 37 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు.


సిహెచ్ వైష్ణవి (589)



ఎం.వర్షిత (582)


జి నిహారి (581)

ప్రపంచ పుస్తకం - ప్రాధాన్యతపై సదస్సు

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల టాంపోయ్ గ్రంథాలయంలో పుస్తకం – ప్రాధాన్యత అనే అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఒక వ్యక్తి తన జీవితములో మొదటి 25 సంవత్సరాలు తలదించుకొని పుస్తకాలను చదవడం వలన మిగిలిన 75 సంవత్సరాల జీవితం తలెత్తుకొని సగర్వంగా జీవించవచ్చని తెలియజేశారు. దానికి ఉదాహరణగా కళాశాల పూర్వ విద్యార్థి అయిన ఉదయ కృష్ణారెడ్డి ఎంతో కష్టపడి ఈరోజు సివిల్ సర్వీస్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించాడని తెలియజేశారు. అనంతరం జవహర్ భారతి నర్సింగ్ కళాశాల వైస్ప్రిన్సిపాల్ జి.భాగ్యలక్ష్మి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం ప్రపంచ పుస్తక దినోత్సవం నినాదం అయిన సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో సాహిత్య పాత్ర అని, ఒక మనిషి సంపూర్ణ మానవుడిగా ఎదగాలంటే గొప్ప సాహిత్యం తప్పనిసరిగా చదవాలని తెలియజేశారు. మరో వక్త అయిన విక్రమ సింహపురి కళాశాల గ్రంథాలయాధికారి ఒ.పి.పాపయ్య ప్రసంగిస్తూ మనోవికాసానికి, వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాన్ని మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని ఈ సందర్భంగా నొక్కి వక్కాణించారు. కళాశాల గ్రంథాలయాధికారి కె.బ్రహ్మానందం మాట్లాడుతూ ఒక విద్యార్థికి బాల్యం నుంచి చదివే అలవాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ అలవడినచో భవిష్యత్తులో గొప్పవారిగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. లైబ్రేరియన్ డాక్టర్ డి.వెంకట్రావు ప్రసంగిస్తూ మహాత్మా గాంధీని ప్రభావితం చేసిన పుస్తకం అంటు దిస్ లాస్ట్ అని, అమెరికా సంయుక్త రాష్ట్రాల 16వ ప్రెసిడెంట్ అయిన అబ్రహాం లింకన్ను ప్రభావితం చేసిన పుస్తకం జార్జి వాషింగ్టన్ జీవిత చరిత్ర అని, ఇందిరాగాంధీని ప్రభావితం చేసిన పుస్తకం నెహ్రూ రాసిన లేఖలని, విశ్వోదయ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డిని ప్రభావితం చేసిన పుస్తకం విక్టర్ హ్యూగో రాసిన లే మిజరబుల్స్ అని తెలియజేశారు. విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొని విజయ వంతం చేశారు.



మాట్లాడుతున్న వక్తలు

సీతారామపురంలో ఉత్తమ ఫలితాలు



ప్రజాశక్తి-సీతారాంపురం

సీతారామ పురం మండలం సింగర్ సిన్నాగం పల్లె పంచా యతీ మరియాపురానికి దాసరిపల్లి ప్రవీణ్ 10వ తరగతి ఫలితాలు 583 మార్కులతో సత్తా చాటాడు. ప్రైవేట్ స్కూల్లో చదివే అతను అతను భవిష్యత్తులో మరింత రాణించాలని అందరూ ఆకాంక్షించారు. అదేవిధంగా అయ్యవారిపల్లి జడ్పీ హైస్కూల్లో ఎస్ గురు హాసిని.579. లహరి.556, పుష్పాంజలి 555 మార్కులతో ఉత్తమ ఫలితాలు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు వారిని హెడ్మాస్టర్ షేక్.షఫీ అహ్మద్ అభినందించారు. మొత్తం 41 మంది విద్యార్థులు హాజరు కాగా 34మంది పాస్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగులో 95 మార్కులు చాటిన విద్యార్థులకు ప్రోత్సాహ నగదు అందజేస్తామని సీతారాంపురం మండల అయ్యవారిపల్లి జడ్పీ హైస్కూల్ తెలుగు టీచర్ ఏవి రమణయ్య తెలిపారు. ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు బహుమతిగా అందిస్తానని పరీక్ష టైంలో చెప్పానన్నారు. ఆ మాటకు కట్టుబడి 95 కు పైగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థి విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీ నగదు అందజేస్తానని తెలిపారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మంచి ఫలితాలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సాంఘిక సంక్షేమ సహాయ అధికారి పరిధిలోని ఏడు వసతి గృహాలకు సంబంధించి బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని ఎఎస్ డబ్ల్యూఓ తిరుపతయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొత్తం కోవూరు ఏఎస్ డబ్ల్యూ వరిధిలోని ఏడు వసతి గృహాలకు సంబంధించి 78 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 71.79 శాతం ఫలితాలు రావడం జరిగిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉత్తమ ఫలితాలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలకు అవి సొంతమని మండల విద్యాశాఖాధికారి షేక్ మస్తాన్ వలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల ఫలితాలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 74శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ ఏడాది పరీక్షలు రాసినవారు 368 కాగా ఉత్తీర్ణత సాధించిన వారు 273 మంది అని తెలిపారు. మండల ప్రథమ స్థాయి ఎం.అక్షిత 571 మార్కులు ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థాయి షేక్. తసిం పిజ్జా 570 మార్కులు తతీయ స్థాయి డి. స్రవంతి 568 మార్కులు గడ్డంవారిపల్లి ఉన్నత పాఠశాల మంచి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. కావున అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ఆయన శు భాభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల హవా..

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమమైన ఫలితాలను సాధించి అగ్రస్థానాన నిలిచారు. మండలంలోని కట్టుబడి పాలెం ఉన్నత పాఠశాలకు చెందిన కేకే చక్రధర్ 588 మార్కులతో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను సైతం అధిగమించి మార్కులు తేవడం గర్వించదగ్గ విషయమని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ సంతోషం వ్యక్తం చేశారు. అదే పాఠశాలకు చెందిన పవిత్ర 572 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది దగదర్తి ఉన్నత పాఠశాలకు చెందిన వి బాలన్స్ 566 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలువుగా ఎన్ పవిత్ర ద్వితీయ స్థానంలో 561 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉంటున్నాయని భావన విద్యార్థుల్లో తేవడం గమనార్హం. మండలంలో 10వ తరగతి పరీక్షలు రాయిగా 192 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 84.96 శాతం నమోదవడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 81.14 దగదర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం 82.47గా ఉండడం గర్వించదగ్గ విషయమని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించడం కారణంగా అనేక అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగిస్తున్న ఉపాధ్యాయులు అర్హత కలిగిన వారై విద్యాబోధనలో అనుభవం కలిగిన వారై ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాల కోసం విద్య కొనసాగించిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో చేర్చి రూ.వేలకు వేలు వారికి ఫీజులు కట్టే కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలు పిల్లలకు ఉచిత యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, షూలు, ప్రతి విద్యార్థికి రూ.15వేల ఆర్థిక సాయం, నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

సత్తాచాటిన జెడ్పి విద్యార్థులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి తమ ప్రతిభను చూపించారు. మండలంలో 10వ తరగతి పరీక్షలకు 236 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 176 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గుబిలి తరుణ్ తేజ్ ప్రథమ స్థానం(586) తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.గురుచక్రధర్(582) మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.ధన్యశ్రీ (580) మార్కులు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వారిని ఎంఇఒలు రమేష్, రమణయ్య విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య వారిని అభినందించారు.


గుబిలి తరుణ్తేజ(586)


గురు చక్రధర్(586)


ఎ.ధన్యశ్రీ(580)

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో మొత్తం 8 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలు ఉన్నాయని, పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మొత్తం 305 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా వారిలో 207 మంది విద్యార్థులు 67.87 శాతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని బోగోలు మండల విద్యాశాఖ అధికారి జయమ్మ పేర్కొన్నారు. బోగోలు మండలం మొదటి ర్యాంకు విశ్వనాథరావుపేటలోని ఎస్ఆర్కె, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న బి.లక్ష్మి ప్రియా, సాతనారిపాలెం గ్రామంలో ఉన్న ఎంఎల్ఎన్ పాఠశాలలో చదువుతున్న బి.స్రవంతి, 583 మార్కులతో 2 ర్యాంకు, పాత బిట్రగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆర్, జ్యోతిర్మయికి 576 మార్కులతో 3 ర్యాంకు సాధించిందని తెలిపారు.

సంగంలో 'పది' విద్యార్థుల హవా..


ప్రజాశక్తి-సంగం

సంగం మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలలు, ఒక గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించారు. సంగం జెడ్పీ హై స్కూల్ లో 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. స్వర్ణ భారతి అనే విద్యార్థి 584 మార్కులు సాధించి మండలం మొదటి స్థానంలో నిలవగా.. ఆర్.సోఫియా అనే విద్యార్థి 581 మార్కులు సాధించి మండలం రెండో స్థానంలో నిలిచింది. గురుకుల పాఠశాలలో 81మంది పరీక్షకు హాజరవగా 72మంది ఉత్తీర్ణత సాధించారు. కె.చిన్నారి అనే విద్యార్థి 547 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది.తరుణవాయి జెడ్పీ హైస్కూల్లో 25మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 22 మంది ఉత్తీర్ణత సాధించారు. పి.మధు చరణ్ అనే విద్యార్థి 568 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు. కొరిమెర్ల ప్రభుత్వ హై స్కూల్లో 12 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు. డి.అమృత లహరి అనే విద్యార్థి 504 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. గాంధీజన సంఘం జెడ్పీ హై స్కూల్లో 39 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా.. 31 మంది ఉత్తీర్ణత సాధించారు. టి.విమల అనే విద్యార్థి 546 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. దువ్వూరు జెడ్పీ హై స్కూల్ లో 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 31 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.రోహిత్ కుమార్ అనే విద్యార్థి 527 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు. అన్నారెడ్డిపాలెం జెడ్పీ హై స్కూల్లో 46 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. పి.చరణ్ చరణ్ అనే విద్యార్థి 572 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు. మర్రిపాడు జెడ్పీ హై స్కూల్లో 52 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా.. 40మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్ మన్మోహన్ అనే విద్యార్థి 560 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు.



పదో తరగతి ఫలితాలలో సంగం జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్వర్ణ భారతి అనే విద్యార్థి 584 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా.. ఆర్ సోఫియా అనే విద్యార్థి 581 మార్కులు సాధించి మండలం రెండో స్థానంలో నిలిచింది. 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా.. 75 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల చైర్మన్ మంచికలపాటి మోహన్, ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

జూన్కు 3లక్షల ఇళ్లు సిద్ధం



పజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2.ఒ ప్రకారం 3 లక్షల ఇళ్లను పూర్తిచేసే లక్ష్యంగా దరఖాస్తులను లబ్ధిదారులు స్వీకరిస్తున్నట్లు హౌసింగ్ డిఇ ఫిరాన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచనతో కూటమి ప్రభుత్వం ప్రతిఒక్కరూ సొంతింటి కలలను నెరవేర్చుకునేందుకు జూన్ 30 నాటికి మూడు లక్షలు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎస్సి, ఎస్టిలు ఇచ్చిన ఇళ్లను తట్టుకోలేక గత ప్రభుత్వంలో ఇచ్చిన నగదు సరిపోక కట్టుకోలేకపోతున్నారని కూటమి ప్రభుత్వం అదనంగా ఎస్సిలకు రూ.50వేలు, ఎస్టిలకు రూ.75వేలు అందజేస్తుందన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు రేషన్కార్డు ప్రాధాన్యత కాదని ఆధార్ కలిగిన అర్హులు భార్యాభర్త ఆధార్తో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి స్థల నిర్ధారణ సర్టిఫికెట్ కులము ఆదాయం తప్పనిసరి అని బిసి, ఒసిలకు ఆదాయ స్థల ధ్రువీకరణ పత్రం ఉంటే సరిపోతుందని అప్పుడు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే 941 మంది దరఖాస్తు చేసుకున్నారని తహశీల్దార్ కార్యాలయం నుండి స్థల నిర్ధారణ సర్టిఫికెట్లు 403 మాత్రమే సర్టిఫికెట్లు మాత్రమే తీసుకొచ్చారన్నారు. మిగతా వారి స్థల ధ్రువీకరణ పత్రాలపై ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వాలందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు. మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి బుధ వారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలను ప్రక టించారు. మండలంలో 352 మందికి గాను 278 మందితో పదవ తరగతిలో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఉగ్రదాడి ఘటనపై ఎంఎల్ఎ దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-కావలి:జమ్మూ కాశ్మీర్ పహాల్ గామ్ ఉగ్రదాడిలో మంగళవారం మృతి చెందిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ మృతి పట్ల కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటన కావలిని శోక సముద్రంలో నింపిందని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయ సహకారాలు అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. గురువారం జరిగే అంతిమయాత్రలో తాను కూడా పాల్గొంటానని, కావలి ప్రజలు కూడా పాల్గొని ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఎంఎల్ఎతెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉగ్రవాదులను అణిచి వేతలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం. అని కాంగ్రెస్పార్టీ నేత చేవూరు దేవకుమార్‌రెడ్డి విమర్శించారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్యఅని ,ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం. కాశ్మీర్ లో ప్రకతి అందాలను తిలకించేందుకు వచ్చిన అమాయక పర్యాటకుల పై ముష్కరులు సాగించిన నరమేధం మనస్సును కలిచివేసింది.

కావలి వాసి మృతికి సంతాపం

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) ఉన్నారన్న వార్తతో దిగ్భ్రాంతి కి గురయ్యానని ఎంఎల్‌సి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజాశక్తి-కోవూరు

కాశ్మీర్లోని పర్యాటకులపై ఉగ్రదాడి తీవ్రంగా ఖండిస్తున్నామని కోవూరు జనసేన ఇన్‌ఛార్జి సిహెచ్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని గాంధీ పార్కు వద్ద బుధవారం మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం క్యాండిల్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం హిందూ పర్యాటకులనే లక్ష్యంగా పెట్టుకుని ఈ ముష్కరులు దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నాదెండ్ల మనోహర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఇచ్చిన సూచనల మేరకు జమ్ము కాశ్మీర్ బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28మందిని హతమార్చడాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించి, మృతులకు సంతాపం తెలిపారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం ఉదయం కావలి పార్టీ కార్యాలయంపై పార్టీ జండాను అవనతం (జెండాను పోలు మధ్యవరకు) చేసి, జనసేన నాయకులు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. అదేక్రమంలో సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించే కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

మట్టి నమూనా పరీక్షలకు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు:కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా తమ భూములకు సంబంధించిన మట్టి పరీక్షలుచేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు.

సాగునీటి కాలువల్లో పూడికతీత



అర్జీలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు

సాగునీటి కాలువలలో పూడికలు తీయడం రైతుల పాలిట వరమైందని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె విడవలూరు గ్రామాన్ని సందర్శించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నట్టు తెలిపారు. నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం కోసమే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ధాన్యం విక్రయించిన 24గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవ్వడమే కాకుండా హమాలీ కూలీలు కూడా ప్రభుత్వం అప్పటికప్పుడే చెల్లించడం ఇదే మొదటి సారన్నారు. ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుభిక్షంగా వున్నారన్నారు. ఎంఎల్ఎలను ప్రజలతో మమేకం చేయడం కోసమే నెలకోసారి పెన్షన్ల పంపిణి, స్వచ్ఛ ఆంధ్ర, పబ్లిక్ గ్రీవెన్స్ లాంటి కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారన్నారు. డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణాన్ని కూడా అతిత్వరలోనే పూర్తి చేస్తానన్నారు. విడవలూరులోని ఇందిరమ్మ కాలనీ, కామాక్షి నగర్ ప్రాంతాలను త్వరలోనే పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రెయినేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధిస్తానన్నారు. ఎన్నికలలో చేసిన హామీలను ఒక్కోటిగా అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామని అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పరిపాలన చేయడం చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. నిరక్షరాస్యత నిర్మూలనలో ప్రజాప్రతి నిధులు, నాయకులు భాగస్వాములై కోవూరు నియోజకవర్గంలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ సూర్యకుమారి, ఎంపిపి ఏకుల శేషమ్మ, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మార్తురు శ్రీనివాసులు రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, సత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రంలో సందర్శన



పొగాకును పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలిగిరి

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం లో ఐదు మండలాలకు సంబంధించిన సుమారు 1500 మంది రైతులు పొగాకు పంటను పండించి జీవనోపాధి పొందుతున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల్లో అధిక పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.దీనికి తోడు దిగుబడి కూడా బాగా తగ్గింది. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సుమారు క్వింటాకు పదివేల రూపాయలు తక్కువ ధర పలుకుతుంది.దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని రైతాంగం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా కలిగిరి లోని పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. రైతాంగం తో మాట్లాడి వారి సమస్యలను బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతేడాది క్వింటా పొగాకు అత్యధికంగా 38 వేల రూపాయలు పలుకుగా, కనిష్టంగా 28 వేల రూపాయలు పలికిందన్నారు.రెండో నెంబర్ కూడా 25 వేల రూపాయలు వరకు అమ్మకం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రెండో నెంబర్ పొగాకు కూడా కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పొగాకు కొనుగోలు కంపెనీ వారు సిండికేట్ అవడం ద్వారానే గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఎమ్మెల్యే ముందు వాపోయారు. అనంతరం పొగాకు బోర్డు ఏఎస్ఓ మురళి పాండేతో ధరల స్థిరీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా అన్ని కంపెనీల వారితో మాట్లాడి వేలంలో పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు. పొగాకు ధరకు గిట్టుబాటు కల్పించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐదు మండలాల పొగాకు రైతులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



ప్రజాశక్తి - ఉదయగిరి :ప్రాథమికోన్నత పాఠశాల జిసిపల్లిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల జి చెరువుపల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ఎస్ఎ-2 పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలపై సంతృప్తి చెందిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు చిరంజీవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడే వేడుకలను జయప్రదం చేయండి..



కరపత్రాలు పంచుతున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం

:ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లోని దుకాణదారుల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి కార్మికుడికి పండుగ రోజు మేడే అని, మేడే పండుగ రోజు ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేసి మేడే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మేడే రోజు సాయంత్రం 4గంటలకు జరిగే ప్రదర్శనలో కార్మికులు, రైతులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, అనంతసాగరం సిపిఎం కార్యదర్శి జక్రయ్య, రసూల్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరంలోని అక్కచెరువుపాడులో ఉన్న టిడ్కో గృహాల వద్ద అంధకారం అలముకుందని, దీనితోడు అసాంఘిక కార్యక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి అక్కడ ప్రజలు సమాచారం అందించారు. దీంతో స్పందించిన ఆయన హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పోలీసులకు సమాచారం ఇచ్చి.. అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను వివరించారు. వెంటనే చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు. ఇక్కడ ఇలాంటివి జరగకూడదని, దగ్గర గస్తిని ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కషి చేసిన నూనె మల్లికార్జున యాదవ్ ను స్థానిక ప్రజలు అభినందించారు.కార్యక్రమంలో ఏ ఈ రమణారెడ్డి, డిఇ ముజాదీన్, మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు ముందుకు రావాల ంటూ నగర పంచాయతీ చైర్ పర్సన్ పలువురు దాతలకు పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో బుధవారం మరో చలివేంద్రను ఏర్పాటుచేసిన చైర్ పర్సన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కోవురు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చలివేంద్రలు ఏర్పాటు చేస్తున్న చైర్ పర్సన్ ను కొనియాడారు.

నేడు విపత్తుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట: జాతీయ విపత్తుల నివారణపై ప్రజలలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం జువ్వలదిన్నె గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ విపత్తులపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, రోడ్డు భవనాల శాఖ, ఆరోగ్యశాఖ, మత్స్యకార శాఖ ఇతర శాఖలతో కలిసి సమన్వయం చేసుకొని జువ్వలదిన్నె గ్రామంలో కావలి రెవెన్యూ అధికారి సమక్షంలో జాతీయ విపత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పెళ్లికానుక అందజేస్తున్న దృశ్యం

పెళ్లికానుక అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి:కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షులు చింతనబోయిన బయన్న పెళ్లి కానుకను అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామం బిసి కాలనీ కు చెందిన పేరుబోయిన నాగేశ్వరరావు, బాలచెన్నమ్మ దంపతుల కుమార్తె శిరీష వివాహానికి రూ.10వేలను పెళ్ళికానుకగా అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు, బాల చెన్నమ్మ కుటుంబ సభ్యులు శాసన సభ్యులకు అభినందలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బొజ్జ నరసింహులు, పెద్ద వెంకటయ్య, రాంమోహన్, స్థానికులు పాల్గొన్నారు.